


# సూర్య

ప్రతి దినపత్రిక

www.suryaa.com

## గుంటూరు పల్నాడు



**మహాశివరాత్రి పర్వదినం**

# భక్తులకు సకల సౌకర్యాలు కల్పించండి



**- ఎమ్మెల్యే ధూళిపాళ్ల**

**పెదకాకాని మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు గురువారం పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవముల సమీక్ష సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు ధూళిపాల నరేంద్ర కుమార్ కు ఆలయ అధికారులు అర్చకస్వాములు మేళతాళములతో సాదర స్వాగతము పలికారు శ్రీ భ్రమరాంబ సమేత

మిగతా 3లో

## క్వాంటం వ్యాలీ శంకుస్థాపన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్: ఈ నెల ఏడవ తేదీన క్వాంటం వ్యాలీకి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా గురువారం ఉద్దండరాయ పాలెం వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా క్వాంటం వ్యాలీ నెలకొల్పుతున్న విషయం విదితమే. శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఆహ్వానితులు అందరూ

3లో

## నగరంలో ఈ నెల 9,10 తేదీల్లో త్రాగునీటి సరఫరాలో అంతరాయం

**కమిషనర్ కె.మయూర్ అశోక్**

గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్: గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని తక్కెళ్ళపాడు హెడ్ వాటర్ వర్క్స్ నుండి నీటిని పంపింగ్ చేయు పంపింగ్ లైనుపై సీత నగర్ వద్ద లీకు ఏర్పడి త్రాగునీరు వృధా అవుతున్నదని సదరు లీకు వలన త్రాగునీరు వృధా అవుతుందని, లీకు మరమత్తు పనులను ఈ నెల 9, 10 తేదీల్లో చేయడానికి ఇంజినీరింగ్ అధికారులు కార్యాచరణ సిద్ధం చేసుకున్నారని

3లో

# ప్రాంగణ ఎంపికలో ఆర్.వి.ఆర్-జె.సి. ప్రతిభ

**ప్రాంగణ ఎంపికలో 92 మంది విద్యార్థులకు ఉద్యోగాలు**



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ తమ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో 92 మంది విద్యార్థులు రూ. 4 లక్షల నుంచి రూ.6.75 లక్షల వరకు వార్షిక ప్యాకేజీలతో ఉద్యోగాలు సాధించడం గర్వకారణమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను గురువారం నాడు కళాశాల సిబ్బంది అభినందించారు. నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా అందిస్తున్న అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్, సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి, కోడింగ్ ప్రాక్టీస్, మాక్ ఇంటర్వ్యూలు వంటి కార్యక్రమాల ఫలితంగానే

3లో



## కలెక్టర్‌ను కలిసిన వక్ఫ్ బోర్డ్ చైర్మన్

గుంటూరు, మేజర్ న్యూస్ : ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ను గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డు అంశాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు.

## నూతన నటీనటులతో తెనాలిలో దిలీప్ రాజా ప్రయోగం

తెనాలి, మేజర్ న్యూస్: తెనాలి రూరల్ మండలం లోని కొలకలూరు, అంగల కుదురు, క్వారీ లోకేషన్లలో గత రెండురోజులుగా సినీ దర్శకుడు దిలీప్ రాజా నూతన నటీనటులతో సినిమా ప్రయోగం చేస్తున్నారు. విశాఖ పట్నంకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి రిత్విక్ రెడ్డి, పాలకొల్లుకు చెందిన సాయి ప్రకర్ష, జంగారెడ్డిగూడెం సుజితలపై యూనివర్శిటీ నేపథ్యంలో జరుగుతున్న



మిగతా 3లో

## నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నేడు జాబ్ మేళా

**- జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి శాసనసభ్యులు కన్నా**

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పట్టణములో నేడు జరగనున్న జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమం పై ఆయన

మిగతా 3లో



## కాంపిటేషన్ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలి

మిగతా 3లో

## ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె జయప్రదం

# చేయాలని కరపత్ర ఆవిష్కరణ



**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్:** కార్మికుల శ్రమను కార్పొరేట్ కంపెనీల యజమానులకు దోచి పెట్టేందుకే మోడీ–షా ద్వయం నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చారని ప్రగతిశీల కార్మిక సమాఖ్య ఉమ్మడి గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు నన్నం పోతురాజు ఆరోపించారు. ఫిబ్రవరి 12న సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర కమిటీ వేసిన కరపత్రాలను పిడుగురాళ్ల పట్టణంలోని స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా వద్ద గల పూలే విగ్రహం ఎదుట కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చికాగో లో అమరులు చిందించిన నెత్తుటి త్యాగాలు, అనంతరం కార్మిక వర్గం చేసిన పోరాటాలకు తలొగ్గిన అప్పటి ప్రభుత్వాలు 8 గంటల పని దినానికి చట్టబద్ధత కల్పించడం జరిగిందన్నారు. నేడు మోడీ–షా ద్వయం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పోరేట్ కంపెనీల యజమానులకు లాభాలు దోచిపెట్టేందుకు 4లేబర్ కోడ్ లను తీసుకురావడంతో పాటు 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ కార్మికుల జీవితాలను విచ్ఛిన్నం చేయడానికి సన్నాహాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలోని కార్మిక,కర్షకుల శ్రమను కార్పోరేట్ కంపెనీలకు దోచి పెట్టేందుకు తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న దేశ వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల కార్మిక సమాఖ్య పిడుగురాళ్ల పట్టణ కమిటీ సభ్యులు జె కృష్ణా నాయక్, షేక్ నాగులు, రామారావు, కుల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె కృష్ణ , జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి జక్కా బ్రహ్మయ్య, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ల్యాప్‌టాప్ చోరీలకు పాల్పడిన అంతరాష్ట్ర నిందితుడు అరెస్ట్

- 11 రాష్ట్రాల్లో 61 ల్యాప్ టాప్ లు చోరీ చేసిన నిందితుడు
- నిందితుడి వద్ద నుంచి సుమారు రూ.12 లక్షల విలువైన 15 ల్యాప్‌టాప్ లు స్వాధీనం
- విలేకరుల సమావేశంలో మంగళగిరి డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ



**మంగళగిరి, మేజర్ న్యూస్:** ప్రముఖ విశ్వవిద్యాలయ హాస్టల్స్ లో అపరిచితునిగా సంచరిస్తూ విద్యార్థుల ల్యాప్ టాప్ లను చోరీ చేస్తున్న అంతరాష్ట్ర నిందితుడిని మంగళగిరి రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి సుమారు 12 లక్షల విలువైన 15 ల్యాప్ టాప్ లను స్వాధీనం చేసుకున్నట్లు నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ తెలిపారు. మంగళగిరిలోని ఆయన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి మురళీకృష్ణ వివరాలను వెల్లడించారు. తమిళనాడు రాష్ట్రం తిరువారూరు పులివలం గ్రామానికి చెందిన పతమిల్ సెల్వన్ న్యాయవిద్య చదువుకుని ల్యాప్ టాప్ ల దొంగతనాలకు అలవాటుపడ్డాడు. ఈ నేపథ్యంలో గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కురగల్లు అమృత యూనివర్సిటీ హాస్టల్లో గత ఏడాది డిసెంబర్ 31వ తేదీన మూడు ల్యాప్ టాప్ లను దొంగిలించాడు.అదే రోజున నీరుకొండ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ హాస్టల్లో రెండు ల్యాప్ టాప్ లను చోరీ చేశాడు. ఆయా ఫిర్యాదులపై కేసు నమోదు చేసిన మంగళగిరి రూరల్ పోలీసులు సిసి ఫుటేజ్ ఆధారంగా సమగ్ర విచారణ చేపట్టినట్లు డిఎస్పి తెలిపారు. అమృత విశ్వవిద్యాలయం సీనియర్ వార్డెన్ మోహన్ కృష్ణన్ ఇచ్చిన ఫిర్యాది మేరకు విచారణ చేపట్టి నిందితుడు సెల్వన్ ను గురువారం ఉదయం ఎర్రబాలెం డాన్ బాస్కో ఉన్నత పాఠశాల సమీపంలో అరెస్టు చేసి అతని వద్ద నుంచి సుమారు రూ. 12 లక్షలు విలువ చేసే 15 ల్యాప్ టాప్ లను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి తెలిపారు. ఉబర్ యాప్ ద్వారా కారులో యూనివర్సిటీలకు అడ్మిషన్ పేరుతో లోపలకి వెళ్లి ఆఫీస్ కి వెళ్లకుండా, హాస్టళ్లకు వెళ్లి చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసుల విచారణలో తేలిందన్నారు . సెల్వాన్ చోరీ చేసిన ల్యాప్ టాప్ లను ఢిల్లీ చెన్నై నగరాల్లో విక్రయించినట్లుగా తెలిపారు. విలేకరుల సమావేశంలో మంగళగిరి రూరల్ సీఐ ఏవీ బ్రహ్మం ఎస్ఐలు సిహెచ్ వెంకట్, ఆర్ రవితేజ, ఏఎస్ఐ రత్నరాజు, హెడ్ కానిస్టేబుళ్లు డి శ్యామ్, బి. రామలింగేశ్వరరావు, సాగర్ సాగర్ పాల్గొన్నారు.



# మిరప తోటలను పరిశీలించిన ఉద్యానవన అధికారి

## - మిర్చిలో ఆశించు తెగుళ్ల నివారణకు పలు సూచనలు

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం ,ముత్యాలంపాడు, తంగెడ గ్రామాలలో మిర్చి తోటలను గురజాల ఉద్యాన అధికారి వై మోహన్ గురువారం పరిశీలించారు .ఈ సందర్భంగా రైతులనుద్దేశించి ఆయన పలు సూచనలు చేశారు.ప్రస్తుతము మిరప తోటలు పిందె , కాయ దశలలో ఉన్నవని, మిర్చి లో నల్ల తామర పురుగు ఆశించినట్లయితే ఈ సూచనలు పాటించవలసిందిగా రైతులను కోరారు. నల్ల తామర పురుగులు ఉష్ణోగ్రతలు 20 నుండి 30 డిగ్రీలు ఉన్నప్పుడు దీని ఉధృతి అధికంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా డిసెంబరు నుండి ఫిబ్రవరి వరకు దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ పురుగులు ఆకుల క్రింద వైపు పువ్వులలో ఎక్కువ సంఖ్యలో చేరి పత్రహరితం గీకి వేయడం తో పాటు రసం పీల్చడం ద్వారా కణజాలం దెబ్బతినడం వలన ఆకులు మాడిపోయినట్లు కనిపించడం, పువ్వులు గోధుమ రంగులోకి మరి రాలిపోవడం జరుగుతుందన్నారు . పిల్ల పురుగులు కాయ తయారయ్యే దశలో ఎక్కువగా లేత కాయల మీద ఆశించి రసం పీల్చడం ద్వారా కాయలు గట్టిగా, గిడసబారి ఇటుకరాయి రంగులోకి మారిపోయి కాపు మీద ప్రభావం చూపి నష్టం కలిగిస్తాయని మోహన్ తెలిపారు.

### నల్ల తామర పురుగు నివారణ, నియంత్రణ

దీని జీవిత చక్రం 4 దశలలో ఉంటుందన్నారు. గ్రుడ్లు, లార్వదశ, ప్యూపా దశ, తల్లి పురుగు దీనిని నివారించడానికి 4 దశాలలోనూ నివారణా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. గ్రుడ్ల దశ .ఈ పురుగు ఆకు అడుగు భాగాన గుంపులుగా గ్రుడ్లను పెడుతుంది. కావున ఆకు అడుగు భాగాన తడిచేలా వేపనూనె పిచికారి చేసినట్లయితే గ్రుడ్లు పెగల కుండా మురిగి పోతాయన్నారు. లార్వదశ.ఈ దశ గ్రుడ్ల నుండి పెగిలిన లార్వ మొక్క క్రింద నేల మీద పడుతుంది. కావున మొక్క మొదళ్ళలో వేప పిండి వేసుకొని నివారించవచ్చునని తెలిపారు . ప్యూపా దశ. ఈ దశ కూడా నెలలో ఉంటుంది కావున వేప పిండి లేదా వేప నూనె మొక్క మొదళ్ళలో వేసుకొని నివారించవచ్చునన్నారు. తల్లి పురుగు. ప్యూప దశ నుండి రెక్కలు వచ్చిన తల్లి పురుగు నెల నుండి మొక్క మీదకు ఎగిరే దశలో ఎకరాకు సుమారు 20 నీలి రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకొనిన ఎగిరిన తల్లి పురుగులు నీలి రంగుకు ఆకర్షితమై జిగురు అట్టలకు అంటుకొని చనిపోతాయని తెలిపారు. పల్నాడు జిల్లాలో పొడి వాతావరణము కారణముగా నల్ల తామర పురుగు ఉధృతి పెరుగుచున్నదని, రైతులు పైన తెలిపిన నివారణ ,నియంత్రణ చర్యలను చేపట్టవలసినదిగా కోరారు .ఈ కార్యక్రమంలో ఎ ఈ వో వంశీ ,ముత్యాలంపాడు వివిఎ దావీదు, తంగెడ విహెచ్ ఎ జబీన, సైదారెడ్డి, పమ్మి పుల్లారెడ్డి, అంజిరెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.



మిర్చి తోటలో చెట్లు పరిశీలిస్తున్న అధికారి మోహన్, రైతులు

## మాచవరంలో ఎరువుల దుకాణాలు తనిఖీలు



**మాచవరం, మేజర్ న్యూస్:** మాచవరం మండలంలోని మండల వ్యవసాయ అధికారిని కే.రామమ్మ పలు ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ఎరువుల డీలర్లు అందరూ ఎం.ఆర్.పి ధరలకు మాత్రమే రైతులకు ఎరువులు అమ్మలని, అధిక ధరలు అమ్మిన డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు. ప్రతి రైతు తప్పనిసరిగా కొనుగోలు చేసిన వెంటనే బిల్లును తీసుకోవాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎరువుల డీలర్లు , రైతులు పాల్గొన్నారు.



## బ్రాహ్మణపల్లిలో రెండు షాపులకు

# రూ. 9,70,500లు జరిమానా

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని శ్రీ శ్రీనివాస ట్రేడింగ్ కంపెనీ, పద్మావతి ఫర్టిలైజర్స్ రెండు షాపులను జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా 'ఓ' ఫామ్స్ ఇంక్లూజన్ లేవని, స్టాక్ రిజిస్టర్ సరిగ్గా రాయనందువలన శ్రీ శ్రీనివాస ట్రేడింగ్ కంపెనీ షాపు నకు రూ. 5,60,000/- లు, పద్మావతి ఫర్టిలైజర్స్ షాపు నకు రూ. 410,500/- లు, మొత్తం రూ. 9,70,500/- రూపాయలకు గాను ఎరువుల స్టాకు అమ్మకం నిలుపుదల చేశారు. అనంతరం జానపాడు గ్రామంలో మట్టి నమూనాలు సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేషనల్ మిషన్ న్యాచురల్ ఫార్మింగ్ పథకంలో భాగంగా వ్యవసాయ శాఖ, ప్రకృతి వ్యవసాయం విభాగం ఆధ్వర్యంలో మట్టి నమూనా సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పిడుగురాళ్ల మండలంలో 900 మట్టి నమూనాలు సేకరిస్తామని వీటిని గ్రామంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కలిసి సంయుక్తంగా చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీకృష్ణదేవరాయలు, మండల వ్యవసాయ అధికారి ఎం సంధ్యారాణి , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జానపాడు గ్రామ నాయకులు ముప్పాళ్ళ సాంబయ్య ఆళ్ల శ్రీను పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఎమ్ లో ఎంటెక్ అడ్మిషన్లు ప్రారంభం

**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఏపీ ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీలో 2026–28 విద్యా సంవత్సరానికి ఎంటెక్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. బీటెక్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు ఈనెల 15వ తేదీ లోగా ఆన్ లైన్ లో ఎంటెక్ అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ వై శివశంకర్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. టెన్త్, ఇంటర్, బీ టెక్ లో 60 శాతం మార్కులతో పాసైన విద్యార్థినీ విద్యార్థులు ఎంటెక్ అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులుగా పేర్కొన్నారు. ఫిబ్రవరి 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగే ఇంటర్వ్యూల ద్వారా విద్యార్థులను ఎంపిక చేయనున్నామని వివరించారు. ఎంపికైన ఎంటెక్ విద్యార్థులకు నూరు శాతం ట్యూషన్ ఫీజు ఉండదని డైరెక్టర్ శివశంకర్ పేర్కొన్నారు. అంతేకాకుండా ఎంపికైన ఎంటెక్ విద్యార్థులకు నెలకు రు. 6 వేల చొప్పున స్టైఫండ్ కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఎన్విరాన్ మెంట్ అండ్ సస్టైనబుల్ ఇంజనీరింగ్, వీ ఎల్ ఎస్ ఐ డిజైన్, ఎంబెడెడ్ సిస్టమ్, ఐవోటీ, మెటీరియల్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నాలజీ కోర్సుల్లో ఎంటెక్ చదువకోరే విద్యార్థులు ఆన్లైన్లో వెంటనే దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. పూర్తి వివరాల కోసం 080 6988 6999 నెంబర్లో సంప్రదించాలని డైరెక్టర్ శివశంకర్ కోరారు.



## మహాశివరాత్రి పర్వదినం

# భక్తులకు సకల సౌకర్యాలు కల్పించండి

మొదటి పేజీ తరువాయి



శ్రీమల్లేశ్వరస్వామి వార్ల దర్శనము అనంతరము అర్చకస్వాములు, వేదపండితులు వేద ఆశీర్వవచనము చేయగా ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ శ్రీ స్వామి వారి శేషవస్త్రముతో సత్కరించి శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదములు అందజేశారు అనంతరము శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మహాశివరాత్రి బ్రహ్మోత్సవములలో భాగముగా ఆలయ కళ్యాణ మండపము నందు వివిధశాఖల అధికారులతో ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలా కుమార్ తో కలిసి సమీక్ష సమావేశము నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యము లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయముతో పనిచేయాలని సూచించారు. అధికారులతో కలిసి వాహనముల పార్కింగ్ ప్రదేశములు, చెరువు కట్ట రోడ్డు, దేవస్థాన ప్రాంగణము వివిధ శాఖల అధికారులతో పరిశీలించి భక్తుల సౌకర్యార్థము అధికారులకు తగు సూచనలు చేశారు బ్రహ్మోత్సవముల ఆహ్వానపత్రికలు, గోడపత్రికలు వివిధ శాఖల అధికారులతో కలిసి నరేంద్రకుమార్ ఆవిష్కరించారు రెడ్డివారి బావి సెంటర్ నందు సుమారు 60 లక్షల రూపాయల వ్యయముతో దేవస్థాన ముఖ ద్వారములు (అర్ఛీ) నిర్మాణములు చేయుటకు దాతలైన కుంచనపల్లి గ్రామ వాస్తవ్యులైన తెనెటీ మహేష్ రెడ్డి, తండ్రి, వెంకటేశ్వరరెడ్డిని ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ శాలువాతో సత్కరించి అభినందించినారు. దేవస్థాన అభివృద్ధికి దాతలు ముందుకు రావటం శుభపరిణామం అని అన్నారు. సమీక్ష సమావేశము నందు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమర్, పెదకాకాని తాహాశీల్దారు కృష్ణకాంత్, పెదకాకాని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, మంగళగిరి డియస్పి సి.హెచ్. మురళీకృష్ణ సి.ఐ. నారాయణస్వామి, పంచాయితీ కార్యదర్శి ప్రసాదు, ఆర్. అండ్. బి ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, అగ్నిమాపకశాఖ, విద్యుత్ శాఖ , ఆర్.టి.సి. నీటిపారుదల శాఖ, ఆరోగ్యశాఖ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ తదితర శాఖల నుండి అధికారులు, సిబ్బంది సమావేశమునకు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో పెదకాకాని యమ్.పి.పి. దొడ్డక శిరీష, పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గ్రామ ఉపసర్పంచ్ వలివేటి మురళీకృష్ణ, పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీనివాసరావు గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం కార్యదర్శి పడమట జగదీష్ కుమార్ గుంటూరు మిర్చి యార్డ్ మాజీ డైరెక్టర్ దర్శి వెంకటేశ్వరరావు శివాలయం మాజీ పాలకమండలి చైర్మన్ దర్శభాస్కరరావు, స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోసూరి పూర్ణచంద్రరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బోయపాటి రామ్మోహన్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పెండ్యాల నాగ సురేష్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుక్కల మల్లిఖార్జునరావు, పాతూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండల మైనార్టీ మాజీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ ఉప్పాల సాంబయ్య, వీరిశెట్టి లక్ష్మీనారాయణ, అలపాటి మణికంత, అలా శ్రీనివాసరావు ఉల్లం శ్రీనివాసరావు పాతురు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యోహాన్ పాతూరు తెలుగుదేశం పార్టీ నాయకులు దర్శి సాంబయ్య ఉయ్యూరు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన నటీనటులతో

# తెనాలిలో దిలీప్ రాజా ప్రయోగం

మొదటి పేజీ తరువాయి

చరిత్రకి సంబందించిన ప్రధాన సన్నివేశాలను ఆయన పూర్తి సాంకేతిక సహకారంతో చిత్రీకరించారు. ఈ సందర్భశీగా గురువారం షూటింగ్ విశేషాలను సీనియర్ దర్శకుడు దిలీప్ రాజా వెల్లడించారు. ఇటీవల తెనాలిలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ పోటీల్లోని విజేతలను ప్రోత్సహిశీచేశీదుకుగాను కొత్తవారితో ప్రయోగం చేస్తున్నానని ఆయన తెలిపారు. మా-ఏపి షార్ట్ ఫిల్మ్ విజేతలను గుర్తించి ప్రభుత్వం తరపున రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సత్కరించినశీదుకు దిలీప్ రాజా ప్రభుత్వానికి కృతజ్ఞతలను తెలియజేశారు. రిత్విక్ రెడ్డి, సాయి ప్రకర్ష, సుజితలపై మాంటెజెస్, ఎక్స్ ప్రెషన్స్ ఓరియెంటెషన్ సన్నివేశాలను చిత్రీకరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ ను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నివసిస్తున్న అర్హతగల యువతను సినీనటులుగా తయారుచేస్తున్నట్లు ఆయన వివరించారు. దీనికి తగిన శిక్షణ కూడా ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. కృత్రిమ వర్షం, గ్రీన్‌మేట్, స్మోక్ ఎఫెక్టులను సృష్టించి ఆయా సన్నివేశాల్లో నూతన నటీనటులు ఏవిధంగా నటించాలో సూచించి చిత్రీకరించామని దిలీప్ రాజా చెప్పారు. శుక్రవారం నుంచి సూర్యలంక బీచ్‌లో షూటింగ్ చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. కాగా డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ మైనేని హరి శ్రీనివాస్, మేకప్ చెన్న కేశవ రెడ్డి, కాస్ట్యూమ్స్ సునీత, ఎడిటింగ్ కుమార్ నాయక్, కో-ఆర్డినేటర్ కొలకలూరు భాస్కర్, సహాయ దర్శకుడు నరేష్ దోనే, యూనిట్ సభ్యులు సురేష్ నాయక్, భాస్కర్, ఉదయ్ మోదుకూరి, చిత్రీకరణలో సాంకేతిక సాయం అందించారు.

## కాంపిటేషన్ పరీక్షలకు

# విద్యార్థులు సన్నద్ధం కావాలి

మొదటి పేజీ తరువాయి

**గుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని సంఘటన గుంటూరు చలమయ్య బొలిశెట్టి పాండురంగారావు ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఒక పాఠ్యాంశమును బోధించి పలు ప్రశ్నలతో సమాధానాలు రాబట్టారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు సామర్థ్యాలు కలిగి ఉండాలని రకరకాల కాంపిటేషన్ పరీక్షలకు భవిష్యత్తులో సన్నద్ధం అయ్యేందుకు ఇప్పటినుండే పునాది వేసుకోవాలని దాని తగ్గట్టుగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఇదే ఆవరణలో మండల విద్యాశాఖ అధికారులకు జరుగుతున్న విద్యాంజలి 2.0 ఒకరోజు శిక్షణా కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఇక్కడ శిక్షణ పొందిన మండల విద్యాశాఖ అధికారులుతమతమ మండలాల్లోఈ ప్రోగ్రాం ను నిర్వహించాలని,అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు ఈ ప్రోగ్రాంకు హాజరుకావాలని, అందరూ ప్రధానోపాధ్యాయులు విద్యాంజలి 2c0 ప్రోగ్రాంలో నమోదయ్యి తమ తమ పాఠశాలకు కావలసిన మౌలిక వసతులను నమోదు చేయాలని ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించు కోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో డి సి ఈ బి సెక్రటరీ ఏ తిరుమలేష్, జిల్లాలోని అందరూ మండల విద్యాశాఖ అధికారులు-2, సి ఆర్ పి లు, ప్రతి మండలం నుంచి ఒక ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో ఈ నెల 9,10 తేదీల్లో

# త్రాగునీటి సరఫరాలో అంతరాయం

మొదటి పేజీ తరువాయి



నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియచేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పైప్ లైన్ మరమ్మతుల పనుల కోసం ది.9-2-2026 సోమవారం ఉదయం 6 గంటలు నుండి తక్కెళ్ళపాడు హెడ్ వాటర్ వర్క్స్ ఫిల్టరేషన్ ప్లాంట్ పూర్తిగా నిలిపివేయడం జరుగుతుందన్నారు. కావున ది. 9వ తేదీ సాయంత్రం నుండి 10వ తేదీ వరకు తక్కెళ్ళపాడు హెడ్ వాటర్ వర్క్స్ పరిధిలోని నెహ్రూనగర్, శారదకాలనీ, వసంతరాయపురం, రాజీవ్ గాంధీ నగర్, హనుమయ్యనగర్, స్తంబాలగరువు, శ్యామలనగర్, గుజ్జనగుండ్ల, కోర్ట్ కాంపౌండ్, ఏటి అగ్రహారం, తారకరామనగర్ రిజర్వాయర్ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. 11వ తేదీ ఉదయం నుండి యధావిధిగా త్రాగునీటి సరఫరా జరుగుతుందని, కావున నగర ప్రజలు గుంటూరు నగర పాలక సంస్థకు సహకరించి ముందుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.



## క్వాంటం వ్యాలీ శంకుస్థాపన

# ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

మొదటి పేజీ తరువాయి

మధ్యాహ్నం 1.30 గంటల నాటికి ఆసీనులు కావాలని కోరారు. తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, తదితర అంశాలను సంబంధిత అధికారులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, అదనపు ఎస్పీ రమణ మూర్తి, డి ఎస్పీ మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికలో

# ఆర్.వి.ఆర్-జె.సి. ప్రతిభ

మొదటి పేజీ తరువాయి

ప్రముఖ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తున్నాయని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, సీటీఎస్ ప్రాంగణ ఎంపికలో సి.ఎస్.బి.ఎస్ - 3 మంది, సి.ఎస్.డి - 15 మంది, సి.ఎస్.ఎమ్ - 22 మంది, ఐ.ఓ.టి - 3 మంది, సి.ఎస్.ఈ - 37 మంది, ఈ.సి.ఈ - 3 మంది, ఐ.టి - 9 మంది, మొత్తం 92 మంది విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా ఎంపికయ్యారని తెలిపారు. వీరిలో 23 మంది విద్యార్థులు జెన్ సి నెక్ట్స్ కేటగిరీలో రూ.6.75 లక్షల ప్యాకేజీతో ప్రోగ్రామర్ అనలిస్ట్ గా, మిగిలిన 69 మంది విద్యార్థులు జెన్ సి, జెన్ సి ప్రో కేటగిరీలలో ప్రోగ్రామర్ అనలిస్ట్ ట్రైనీ గా రూ.4 లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు సాధించారని వెల్లడించారు. అంతేకాకుండా, మరికొన్ని ప్రముఖ సంస్థలు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో కూడా త్వరలో నియామకాలు ఖరారుకానున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అకడమిక్ అండ్ ఆర్&డి డైరెక్టర్ డా.కె. రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి.శ్రీనివాసరావు, వివిధ శాఖల విభాగాధిపతులు ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారులు సి.హెచ్.శ్రీనివాసరావు, డా.కె.సురేష్ బాబు, వివిధ విభాగాల ప్లేస్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.




## నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో

# నేడు జాబ్ మేళా

మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో నియోజకవర్గంలో ప్రచార నిర్వహిస్తున్నప్పుడు ఎక్కువ మంది యువత ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నా దృష్టికి తీసుకువచ్చారన్నారు. చదువుకున్న విద్యార్థులు ఖాళీగా ఉండటంతో కుటుంబ ఆదాయం వనరులు కూడా మెరుగుపడకపోవడం నేను గమనించానన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యం, ఇచ్చిన హామీలకు నిలబెట్టుకునేందుకు ఫిబ్రవరి 6వ తేదీన విద్యా భవన్ లో మెగా జాబ్ మేళా జరుగుతుందన్నారు. 10వ తరగతి నుంచి డిగ్రీ పూర్తి చేసిన అర్హత కలిగిన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కు 30 ప్రముఖ కంపెనీలు హాజరుకానున్నాయి. విద్యా కేంద్రం డిగ్రీ మరియు పీజి కళాశాలలో మేళా జరుగుతుంది. ఇతర సమాచారం కోసం నెంబర్స్: 8074393466, 7779858789, 9100566581,7702921219 లో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

# ఎస్ఆర్ఎంలో వార్షిక అథ్లెటిక్స్ పోటీలు





**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం నుంచి వార్షిక అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం అయ్యాయి. యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ క్రీడల పతాకాన్ని ఎగురవేసి పోటీలను ప్రారంభించారు. క్రీడలు శారీరక ధృఢత్వానికి దోహద పడతాయనీ, విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలకు అంకురార్పణ చేశారు. పోటీల ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన ఎన్ సీ సీ కవాతు విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు ప్రదర్శించిన యోగా, బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలను వర్సిటీ విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా పవర్ లిఫ్టింగ్, షార్ట్ ఫుట్, జావలిన్ త్రో, రన్నింగ్ పోటీలను నిర్వహించారు. ఏడాదికోసారి జరిగే యూనివర్సిటీ వార్షిక అథ్లెటిక్స్ పోటీల్లో సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొంటారని స్పోర్ట్స్ డైరెక్టర్ విర్ జీ పేర్కొన్నారు. రెండు రోజుల పాటు ఈ పోటీలు కొనసాగుతాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్, డైరెక్టర్లు గురుప్రీత్ సింగ్, అనూపి సింగ్, పంకజ్ బల్వేరియా, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# వంద పడకల వైద్యశాలను కూటమి ప్రభుత్వం వెంటనే నిర్మించాలి

**వినుకొండ మేజర్ న్యూస్:** గురువారం ఉదయం 11 గంటలకు వినుకొండ ప్రభుత్వ వైద్యశాల వద్ద వినుకొండలో 100 పడకల వైద్యశాలను అన్ని వసతులతో కూటమి ప్రభుత్వం వెంటనే నిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వినకొండ పట్టణ సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని వినుకొండ పట్టణ సహాయ కార్యదర్శి కొండ్రముట్ల సుభాని అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి వినుకొండ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ 30 సంవత్సరాల పై నుండి వినుకొండ ప్రభుత్వ వైద్యశాలను 100 పడకలుగా నిర్మించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ సిపిఐ పార్టీ పోరాటం చేస్తుంది. రోగులకు వినుకొండలో కనీసం వైద్యం అందుతుందని అంటే అది కమ్యూనిస్టు పార్టీ చేసిన పోరాట ఫలితమేనని అన్నారు ఆనాటికి ఈనాటికీ ఎంతో జనాభా పెరిగిందని, వాహనాలు పెరిగాయి. ప్రైవేటు వైద్యం పేదలకు అందని పరిస్థితి ఏర్పడింది. చుట్టుపక్కల ప్రజలు 50 కిలోమీటర్లు నుండి వైద్యం కోసం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు సుమారు రోజుకి 300 మంది పేషెంట్లు వచ్చి వైద్యం చేయించుకుంటారని ఇది 30 పడకల వైద్యశాల కావడంతో చిన్న చిన్న వైద్యం కోసం వచ్చిన వైద్యం చేయడానికి వైద్యులు లేక నరసరావుపేట,గుంటూరుకి వైద్యులు రిఫర్ చేస్తున్నారని దూరం పోలేక పేద ప్రజలు అనేకమంది ఇబ్బందులు పడుతున్నారని దాంతోపాటు వినుకొండలో డాక్టర్ల కొరత ఉండటంతో ఉన్న నాణ్యమైన వైద్యం రోగులకు అందించలేకపోతున్నారని దీనికి తోడు వినుకొండలో రోజు యాక్సిడెంట్స్, ప్రమాదాలు జరిగి రక్తం మడుగులో ఉన్న బాధితులను వినుకొండ




వైద్యశాలకు తీసుకుని వస్తే ఇక్కడ ఆర్థోపెడిక్ డాక్టరు, ఆర్థోడ్రామ్ కేర్ లేకపోవడంతో మన జిల్లా కేంద్రం అయిన నరసరావుపేటకు రిఫర్ చేస్తే అక్కడ సరైన వైద్యులు లేక వారు కూడా గుంటూరుకు రిఫర్ చేస్తున్నారని, పేద ప్రజలు వైద్యం అందక ప్రైవేటు వైద్యం కొనుక్కోలేక ఇబ్బంది పడుతున్నారని రాము ఆవేదన వ్యక్తం చేశారు. వినుకొండ నియోజకవర్గం కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా మా ముందు తరాలు మేము వినుకొండ ప్రభుత్వ వైద్యశాల 100 పడకలుగా నిర్మించాలని వినుకొండ వైద్యశాలలో శాశ్వత డాక్టర్లను వెంటనే కేటాయించాలని, వంద పడకల వైద్యశాల వినుకొండకు వచ్చేవరకు సిపిఐ పోరాటం దశలవారీగా జరుగుతుందని ఆయన అన్నారు. అఖిల భారత యువజన సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ వినుకొండలో వంద పడకల వైద్యశాల ఏర్పాటు చేయాలి. మౌలిక సదుపాయాలు కల్పించి వైద్యశాలలో వైద్యుల కొరత లేకుండా శాశ్వత వైద్యులను కేటాయించి, సిటీ స్కాన్ సెంటర్ ని కూడా ఏర్పాటు చేసి రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని సుబ్బారావు పాలకులను, ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో వినుకొండ మండల కార్యదర్శి కొప్పరపు మల్లికార్జునరావు,సిపిఐ వినుకొండ పట్టణ కమిటీ సభ్యులు షేక్ మస్తాన్, షేక్ కిషోర్, చీరాల అంజయ్య, తోట నరసింహారావు, నర్రా వెంకటరత్నం, బొట్టు శీను, సిపిఐ పట్టణ నాయకులు చెన్నకేశవులు, షేక్ ఇబ్రహీం, దుర్గారెడ్డి, గుంజి వెంకటేశ్వర్లు, మహిళా నాయకులు కేసరి రమణ, కాశమ్మ, ఈశ్వరమ్మ, బర్మా లక్ష్మి, బాజీ, నన్ని, జ్యోతి, మల్లేశ్వరి, మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంగవరంలో ప్రజా సమస్యలపై ఎంపీడీవో ఆరా

**గురజాల మేజర్ న్యూస్ :** గురజాల మండలం గంగవరం పంచాయితీ కార్యాలయంలో స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమం నిర్వహించారు ఎంపీడీవో గౌస్య మాట్లాడుతూ ప్రజలు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు అనంతరం గ్రామంలోని పారిశుద్ధ్యం ఆరోగ్యం ఉపాధి హామీ పనులు పాఠశాల ల నిర్వహణపై గ్రామస్తులతో చర్చించారు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు గ్రామ అభివృద్ధికి అన్ని శాఖ ల అధికారులు సమన్వాయంతో పాటించాలని ఆదేశించారు.



# శానంపూడి - మతుకుమల్లి వాగుపై కాజ్వే నిర్మాణానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ శంకుస్థాపన



**వినుకొండ మేజర్ న్యూస్:** నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. గురువారం శావల్యాపురం మండలం శానంపూడి గ్రామం నుంచి మతుకుమల్లి వరకు వెళ్లే మార్గంలో వాగుపై 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న కాజ్వే పనులకు ఆయన ఘనంగా శంకుస్థాపన చేశారు. జీవీ మాట్లాడుతూ..వర్షాకాలంలో ఈ వాగు పొంగి ప్రవహించడం వల్ల శానంపూడి, మతుకుమల్లి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయి ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారని, ఈ కాజ్వే నిర్మాణంతో ఆ సమస్య శాశ్వతంగా తొలగిపోతుందని తెలిపారు. రూ. 40 లక్షల నిధులతో చేపట్టే ఈ నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామానికి బి.టి. రోడ్లు, డ్రైనేజీలు మరియు రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామ ఆరోగ్య దర్శనిపై సమావేశం

**మాచవరం, మేజర్ న్యూస్:** గ్రామ ఆరోగ్య దర్శని కార్యక్రమం పై మండల ప్రజా పరిషత్ మాచవరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశములో ఎంపీడీవో విష్ణు చిరంజీవి , ప్రభుత్వ వైద్యులు డాక్టర్ అన్వేష్, డిప్యూటీ ఎంపీడీవో వైపిఏ ప్రసాద్ లు పాల్గొని ప్రసంగించారు. హాజరైన హెచ్ఎంలు ఐసిడిఎస్ వారు ఏఎన్ఎంలు వైద్యాధికారులు పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ మానవ హక్కుల సంఘానికి

**- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల ఫిర్యాదు**

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కొనసాగుతున్న ఆటవిక పాలనపై జాతీయ మానవ హక్కుల సంఘానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల ఫిర్యాదు చేసింది. జాతీయ మానవ హక్కుల సంఘం చైర్‌పర్సన్ జస్టిస్ సుబ్రమణ్యం ని కలిసిన వైఎస్సార్‌సీపీ నేతలు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై దాడులు, గురజాల నియోజకవర్గం లో అలాగే సాల్మన్ రాజు హత్యకు సంబంధించిన అంశాలను వైసీపీ మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి కమీషన్ దృష్టికి తీసుకెళ్లారు. తెలుగుదేశం పార్టీ తమ రాజకీయ ప్రత్యర్థులను భౌతికంగా అంతమొందించేందుకు ప్రయత్నిస్తున్నారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. దానికి సంబంధించిన వీడియోలు, ఫోటో ఆధారాలను చైర్పర్సన్ ముందు ప్రదర్శించారు. సాల్మన్ రాజును హత్య చేసిన తీరు, దాని వెనుక ఉన్న రాజకీయ కుట్రను కాసు మహేష్ రెడ్డి వివరించటం జరిగింది.



## కొత్త లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**- కార్మిక చట్టాలు అమలు చేయాలని కోరుతూ...**

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని కోరుతూ...పిడుగురాళ్ల ప్రాథమిక వైద్యశాల నందుడాక్టర్ ప్రభావతి కి సమస్యలతో కూడిన సమ్మె నోటీసును సిఐటియు ఆధ్వర్యంలో అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ తెలగపల్లిశ్రీనివాసరావు మాట్లాడుతూ...ఫిబ్రవరి 12 దేశభక్తి సమ్మెలో భాగంగా కేంద్రంలో నరేంద్ర మోడీ 13 సంవత్సరాల పరిపాలనలో కార్మికులకు నష్టం చేసే విధానాలను అవలంబిస్తున్నారని, పెద్ద పెద్ద పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విధంగా, కార్మికుల శ్రమను దోసి పెడుతున్నారని ఆయన విమర్శించారు. అందులో భాగంగానే బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి, కేవలం నాలుగు వేతన కోడ్స్ తీసుకొచ్చారని, వీటివలన కార్మికుల నిజ వేతనాలు పెరగకపోగా అదోగతికి వెళ్తాయని గుర్తు చేశారు. ఆశా వర్కర్లకు పండగ సెలవులు, క్యాజువల్ లీవులు, మేటర్నిటీ లీవులు అమలు చేయాలని, పని ఒత్తిడి తగ్గించాలని, కనీస వేతనం రూ. 26,000లు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ఉద్యోగ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని , మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 12వ తేదీ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆశ వర్కర్లు అందరు పెద్ద ఎత్తున పాల్గొన్నాలనీ సమ్మె నోటీసు అందజేశారు. సమ్మె నోటీస్ అందజేసిన వారిలో ఆశా వర్కర్లు ఈశ్వరమ్మ, నారాయణమ్మ, శివపార్వతి, శిరీష, జెమీమా నాగమణి ,మంగమ్మ, జానబీ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన సమాజమే లక్ష్యం ప్రభుత్వం చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్:** ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. గురువారం శావల్యాపురం మండలం శానంపూడి గ్రామంలో నిర్వహించిన “స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శని – ఆరోగ్యకరమైన సమాజం దిశగా“ అనే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాల్స్‌ను జీవీ స్వయంగా సందర్శించారు. అందుబాటులో ఉన్న వైద్య సేవలు, మందులు మరియు పరీక్షల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం చేరువ చేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు.డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పథకాన్ని సాధించిన ఫిట్స్ విద్యార్థి



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో గల ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకాన్ని సాధించారు. జేఎన్టీయూ అంతర్ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో పిట్స్ కళాశాలలోని ఎంబీఏ విద్యార్థి భరత్ రామ్ విజేతగా నిలిచి బంగారు పతకాన్ని సాధించారు. కళాశాల చైర్మన్ చందు రామారావు కార్యదర్శి విజయలక్ష్మి ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ లక్ష్మీనారాయణ ఫిజికల్ డైరెక్టర్ సాయిబాబు గోపికృష్ణ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీకాంత్ అకాడమిక్ డీన్ డాక్టర్ బండ్రెడ్డి కుమార్ విజయ్ తదితరులు అభినందించారు .ఈ నెల 12 13 తేదీల్లో డిప్లమా విద్యార్థులకు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు కళాశాల పాలకవర్గం తెలియజేశారు.

# ఆరోగ్యకరమైన సమాజం అందరి బాధ్యత



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** 75 తాళ్లూరు గ్రామంలో స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శని కార్యక్రమం గురువారం నిర్వహించారు. స్పెషలాఫీసర్ భాషా పాల్గొని ఆరోగ్యకరమైన సమాజం ఏర్పాటు చేసుకోవడం అందరు బాధ్యత అని అన్నారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటే తమ కుటుంబం బాగుందని ఎంపీడీవో సాయి లీల అన్నారు. హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచి, వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శన యొక్క లక్ష్యం ఆరోగ్యకరమైన సమాజం వైపు



**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ నియోజకవర్గం లోని బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో నిర్వహించినటువంటి స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శని ఆరోగ్యకరమైన సమాజం దిశగా ప్రజలు నడవాలని ముఖ్యమంత్రి కోరారు ఈ కార్యక్రమంలో పెంటల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శని ద్వారా ఆరోగ్యకరమైన సమాజం వైపు నడవాలి అన్న లక్ష్యంతోనే సీఎం చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఈ కార్యక్రమంలో నెలలు నిండిన వాళ్ళు ఎలాంటి ఆహారం తీసుకోవాలి ఎలాంటి ఆహారపు నిబద్ధతలు పాటించాలి ఆరోగ్యం పట్ల ఎలాంటి జాగ్రత్తగా ఉండాలి గ్రామ ప్రాంత ప్రజలను మెరుగైన వైద్యం అందించడం కోసమే ఇలాంటి అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని పెంటల వెంకటేశ్వర్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బొట్లగుంట నాగేశ్వరరావు అద్దలపూడి శ్రీనివాసరావు వక్కలగడ్డ తిరుపతిరావు గూడూరు ఆదినారాయణ దాసరి కోటేశ్వరరావు సచివాలయ సిబ్బంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంబటినీ జోగి రమేష్ ని రెచ్చగొడుతుంది వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంటున్న ప్రభుత్వం చీఫ్ విప్



**వినుకొండ మేజర్ న్యూస్ :** తిరుపతి లడ్డు నెయ్యి కల్తీ వ్యవహారంలో జగన్ పాత్ర బయటపడకుండా ఉండేందుకే డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. లడ్డు నెయ్యి కల్తీ చేసిన పాపానికి జగన్ దేవుడికి, ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.పోలీసులకు బట్టలు ఇప్పిస్తానని మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని, ప్రజలు ఎప్పుడో ఆయనకు బట్టలు ఇచ్చి నిలబెట్టారని చీఫ్ విప్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పోలీస్ యాక్ట్ 30ను ఉల్లంఘించి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు.లా అండ్ ఆర్డర్‌ను అతిక్రమించే ఎవరికైనా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. జగన్ పాలనలో పోలీస్ వ్యవస్థ నిర్వీర్యమై దోపిడీలు, అరాచకాలు, దుర్మార్గాలు పెరిగాయని విమర్శించారు.విధ్వంస పాలన చేసిన వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రశ్నే లేదని, ఐదేళ్లు జంగిల్ రాజ్ పాలన చేసింది జగన్‌నే అని జీవి స్పష్టం చేశారు.ప్రస్తుత సీఎం నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం రాష్ట్రంలో సమర్థవంతమైన పాలన, శాంతి భద్రతలు, అభివృద్ధి మాత్రమేనని చెప్పారు. అభివృద్ధిని అడ్డుకుంటానంటే సహించేది లేదని జగన్‌కు స్పష్టమైన హెచ్చరిక ఇచ్చారు.రెచ్చగొట్టి అల్లర్లు చేయడం కాదు, దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించుకుందామని జగన్‌కు చీఫ్ విప్ జీవి సవాల్ విసిరారు.

# పోషకాహార లోపం జీవనశైలి వ్యాధుల నియంత్రణే లక్ష్యం

## నందిగామలో స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమం - ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని నందిగామ గ్రామంలో స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమం జరిగింది.ఆరోగ్యం, పోషణకు సంబంధించిన గ్రామస్థాయి స్థితిగతులను నెలనెలా తెలుసుకోవడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమమునకు ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు.జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల వినూత్న ఆలోచనతో రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమం ను గ్రామాల్లో పోషకాహార లోపం మరియు జీవన శైలి కారణంగా పెరుగుతున్న వ్యాధుల పై అవగాహన కల్పించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ కేంద్రంగా స్వర్ణ ఆరోగ్య దర్శిని కార్యక్రమం ను నిర్వహించినట్లు ఎంపీడీవో వెల్లడించారు. స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అందుబాటులో ఉన్న ఆరోగ్య సమాచారాన్ని క్రోడీకరిస్తూ,ఆయా ప్రాంతాల్లోని లోటుపాట్లను గుర్తించి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు తగిన ప్రణాళికను రూపొందించుకోవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నందిగామ తో పాటు మండలంలోని మిగిలిన 24 గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఎంపీడీవో వెల్లడించారు.ఫణిదం పిహెచ్సి వైద్యులు డాక్టర్ సాయి తేజ రెడ్డి మాట్లాడుతూ దయాబెటిస్, బిపి, ఊబకాయం లాంటి వ్యాధులను ముందుగానే గుర్తించి తగు నివారణ చర్యల ద్వారా వాటిని రూపుమాపవచ్చు అని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన జీవన శైలి మరియు అలవాట్ల ద్వారా గ్రామస్తులలో చక్కటి ఆరోగ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామాలలో గర్భవతులు మరియు బాలింతలకు అందిస్తున్న టేక్ హోమ్ రేషన్ పథకమును, పాఠశాలలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకముల అమలును సక్రమంగా నిర్వహించాలని, డాక్టర్ సూచించారు. ఇకనుండి ప్రతినెల మొదటి గురువారం రోజున ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ సాయి తేజ రెడ్డి వెల్లడించారు.గ్రామ సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి మాట్లాడుతూ సరైన తాగునీరు, పరిసరాల పరిశుభ్రత ద్వారా గ్రామాల్లో చాలావరకు ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఉండవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిలువూరి కృష్ణ ప్రసాద్, డిపిఎమ్ఓ శ్రీనివాసరెడ్డి, నందిగామ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు శివ ఛాయ, ఏఎన్ఎంలు అంగన్వాడీ సిబ్బంది, ఆషా కార్యకర్తలు, ఆనిమేటర్ లు, సచివాలయం సిబ్బంది, అసిస్ట్ ట్రైనర్ చెంబేటి బొల్లయ్య, ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జెట్టి బాలరాజు ఆధ్వర్యంలో దుగ్గిరాల రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెట్టి బాలరాజు పాల్గొని మాట్లాడుతూ విబిజి రామ్ జి పథకాన్ని రద్దుచేసి 2006లో అమలైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్దించాలని కోరారు .మోడీ ప్రభుత్వ 0 వ్యవసాయ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని , ధరలు పెరుగుతుంటే ధరలను అరికట్టలేని ప్రభుత్వం ఉన్న హక్కులను అరించి వేస్తుందని విమర్శించారు .ధరలు పెరిగి ఉపాధి లేకపోవడం వలన గ్రామీణ పేదలు పలు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు . గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించడానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు చేసిందని చెప్పారు .వి బి జి రామ్ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పునరుద్ధరించాలని ,పని దినాలు వేతనాలు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కార్మిక డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలని, అమలు చేయని తరుణంలో ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె చేసేందుకు వ్యవసాయ కార్మిక రైతు మహిళా సంఘాలు పిలుపునిచ్చాయని అన్నారు. దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో ఉపాధి కూలీలు కార్మికులు మహిళా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు .అనంతరం స్థానిక ఎమ్మార్వో కు. మెమోరాండంను అందజేశారు . కార్యక్రమంలో ఎస్ ఆంజనేయులు కే శ్రీనివాస్ నాగేశ్వరరావు సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 8 న జరిగే మహనీయుల పండుగ విజయవంతం చేయాలి

## మంగళగిరి సాహితీ, కళా, ప్రజా,నేతల పిలుపు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఈనెల 8 న జరిగే మహనీయుల పండుగ విజయవంతం చేయాలని మంగళగిరి సాహితీ, కళా, ప్రజా, నేతలు పిలుపునిచ్చారు. గురువారం జరిగిన సమావేశంలో మంగళగిరి సాహితీ కళావేదిక కన్వీనర్ గుత్తికొండ ధనుంజయరావు, మానవ వికాస మండలి

**అధ్యక్షులు రేఖా కృష్ణార్జున రావు లు మాట్లాడుతూ...**
మన భారతదేశం అనాదిగా మహనీయులకు మహాత్ములకు సద్గురువులకు పుట్టినిల్లుగా విరసిల్లిందని, కారణాలు ఏవైనాప్పటికీ మన మహనీయుల అమృత వాక్కులు చాలా కాలం నుంచి ప్రజలకు లేదని అన్నారు. 8వ తేదీ ఆదివారం ఉదయం మంగళగిరి వీటిజేయం అండ్ ఐ వి టి ఆర్ డిగ్రీ కాలేజీ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగే “మన మహనీయుల పండుగ“కార్యక్రమాన్ని మంగళగిరి నియోజకవర్గంలో పాటు అన్ని ప్రాంతాల ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. భారతదేశం కోసం అనేక త్యాగాలు చేసిన మన మహనీయుల అమృత బోధనలను నేటి తరానికి తెలియజేపేందుకే ఈ మహనీయుల పండుగ ఏర్పాటు చేయటం జరిగిందని ఇందుకోసం అనేక ప్రజాసాహితీ కళా సాంస్కృతిక సంస్థలు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈ సమావేశంలో విశ్వశాంతి కళాపరిషత్ అధ్యక్షుడు పొట్ల బత్తుని లక్ష్మణరావు, ప్రజానాట్యమండలి కళాకారుడు కంచర్ల కాశయ్య, పిరమిడ్ ధ్యాన గురువు ఆకురాతి శంకర్రావు పాల్గొన్నారు.

# జగన్‌కు బూతులు అంటే మహా ఇష్టం




- నిజంగా జగన్ కి బాధ్యత ఉంటే అసెంబ్లీ సమావేశాలకు రావాలి
- కాపు కుల ప్రతిష్టను రాంబాబు దిగజార్చారు
- తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడారు అనేది ముమ్మాటికీ నిజం
- ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు

**మంగళగిరి మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైయస్ జగన్ కు బూతులు అంటే మహా ఇష్టమని, నిజంగా జగన్ కి బాధ్యత ఉంటే అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం నగరంలోని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాలతో కూడిన పరిపాలన నడుస్తుంటే ఓర్వలేక... గతంలో వైసీపీ చేసిన ఘోరాలు బయటకు వస్తుంటే జగన్ భయపడి తప్పుడు రాజకీయాలకు సిద్ధపడ్డాడని విమర్శించారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడారనేది ముమ్మాటికీ వాస్తవమని సిట్ నివేదిక స్పష్టంగా చెబుతున్నా బుకాయించడం సిగ్గుచేటు అన్నారు.ఎన్.డి.డి.బి. ఇచ్చిన రిపోర్టులో జంతు కొవ్వు ఆనవాళ్ళు ఉన్నాయని చెప్పారని, ఆ విషయం బయటకు వచ్చాక ప్రభుత్వం విచారణ చేపట్టిందన్నారు. విచారణలో కూడా కల్తీ నెయ్యి వాడారు అని తేలిందన్నారు. ప్రభుత్వం కచ్చితంగా దోషులను చట్టం ముందు నిలబెడుతుందని, ఈ విషయాన్ని పక్కదారి పట్టించేందుకు అంబటి రాంబాబును జగన్ ఒక పావుగా వాడుకున్నారని విమర్శించారు. సి.బి.ఐ. మాకు క్లీన్ చిట్ ఇచ్చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలంటూ జగన్ గోల చేస్తున్నారనీ, ఎక్కడ క్లీన్ చిట్ ఇచ్చిందో చూపించాలన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియచేసేలా ఒక ఫ్లెక్సీ ఏర్పాటు చేయగానే గగ్గోలుపెడుతున్నారని, అంటే వైసిపి వారికి భయం ఏ స్థాయిలో పుట్టిందో జనానికి ఇప్పటికే అర్థమైందన్నారు. ఫ్లెక్సీ వేస్తే గోల చేస్తున్న జగన్ వైసీపీ సిద్ధం సభల్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పోలిన బొమ్మలు పెట్టి వాటిని వైసీపీ గంజాయి బ్యాచ్ తో కొట్టించి, కాళ్లతో తన్నించినపుడు ఏమైందో చెప్పాలన్నారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు తిట్టినవి తిట్లే కాదు... అవి బూతులే కాదు... అంటూ జగన్ సర్టిఫికెట్ ఇస్తున్నాడు అంటే అతను మానసికంగా ఎంత దిగజారిపోయాడో తెలుస్తుందన్నారు. జగన్ కి బూతులు అంటే మహా ఇష్టం... అవే పవిత్ర వాక్యాలు మాదిరి వినిపిస్తాయని, అంబటి రాంబాబు, కొడాలి నాని, జోగి రమేశ్, వంశీ, పేర్ని నాని వాడే బూతులు ఆయనకు వినసొంపుగా ఉంటాయని ఎద్దేవా చేశారు. జగన్ తన సొంత చెల్లెలు పసుపు చీర ధరిస్తే కూడా ఓర్చుకోలేక అవాకులు చెవాకులు మాట్లాడించి అతని రోత మీడియాలో చెండాలపు రాతలు రాయించాడని గుర్తు చేశారు.అలాంటి నీచ మనస్తత్వం ఉన్న వ్యక్తికి సభ్య సమాజంలో తిరిగే అర్హత ఉందా? అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ఎంటీఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, ఎం టీఎంసీ కార్యదర్శి బళ్ళ ఉమామహేశ్వరావు, జనసేన నాయకులు జొన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## సాగు నీటి సంఘాల సమావేశానికి బస్సులు ఏర్పాటు

**వినుకొండ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, వినుకొండ నియోజకవర్గానికి చెందిన సాగు నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కోసం అమరావతిలో నిర్వహించనున్న ఒకరోజు సమావేశానికి రాష్ట్ర జలవనరుల శాఖ ఆధ్వర్యంలో మూడు బస్సులు ఏర్పాటు చేశారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నీటి సంరక్షణ భద్రత భవిష్యత్తు అనే అంశంపై సాగు నీటి సంఘాల పాత్రపై దిశానిర్దేశం చేసే సమావేశం అమరావతిలో జరగనుంది. ఈ సమావేశానికి హాజరయ్యే సాగు నీటి సంఘాల ప్రతినిధుల కోసం ఎన్ఎస్పి గ్రౌండ్ నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ, సాగునీటి నిర్వహణలో సాగు నీటి సంఘాల పాత్ర అత్యంత కీలకమని, నీటి వనరుల సంరక్షణతోనే రైతుల భవిష్యత్తు సురక్షితమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, సాగు నీటి సంఘాల సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్న కూటమి ప్రభుత్వం

**- ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్**

**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆరోగ్యకరమైన సమాజాన్ని నెలకొల్పడం కోసం కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ప్రజా ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు గురువారం మండల కేంద్రమైన పెదకాకానిలో ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు మొత్తం 11 మందికి 8,12,085/- రూపాయల మొత్తాన్ని చెక్కుల రూపంలో పంపిణీ చేశారు సీఎం సహాయనిధి చెక్కులు అందుకున్న వారిలో తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన మన్నవ సీతమ్మ 52,284/- షైక్ ముంతాజ్ 2,72,840/- కొత్తపల్లి దిలీప్ కుమార్ 20,795/- గుడూరు పరంధామయ్య 40,795/- కొప్పురావూరు గ్రామానికి చెందిన తోట సుబ్బారావు 31,884/-, అప్పికట్ల రంగమ్మ 48,609/-, ఏనుగుల నాగమల్లేశ్వరి 2,12,255/- పెదకాకాని గ్రామానికి చెందిన షైక్ కరీముల్లా 23,795/-, తోకల రామకృష్ణ 43,800/- ఉప్పలపాడు గ్రామానికి చెందిన చలివిమల కృష్ణారావు 30,000/- నంబూరు గ్రామానికి చెందిన మొహమ్మద్ నసీమ గారికి 35,028/- లు చెక్కులు అందుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, పొన్నూరు




నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్రకుమార్ కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ మండల పార్టీ కార్యదర్శి తాళ్ల శ్రీనివాసరావు పెదకాకాని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుక్కల మల్లికార్జునరావు గ్రామ పార్టీ కార్యదర్శి బోయపాటి రామ్మోహన్ గుంటూరు మిర్చి డైరెక్టర్ మాజీ డైరెక్టర్ దర్శి వెంకటేశ్వరరావు పెదకాకాని శివాలయం మాజీ చైర్మన్ అలపాటి సత్యనారాయణ మండల తెలుగుదేశం పార్టీ మైనార్టీ మాజీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్రోసూరి పూర్ణచంద్రరావు తెలుగుదేశం పార్టీ నాయకులు దర్శి సాంబయ్య తక్కెళ్ళపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంపత్ తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన రాష్ట్ర ఎస్సీ నాయకులు నాయకులు సుశీలావు ఉప్పలపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కొర్రపాటి సాంబశివరావు ఎంపీటీసీ శ్రీనివాసరావు కొప్పురావూరు గ్రామ ఉపసర్పంచ్ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ ఆరోగ్య దర్శనితో సమగ్ర ఆరోగ్య రక్షణ

**- ఎంపీపీ కళ్ళం వీర భాస్కర రెడ్డి**

**ముప్పాళ్ల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల ప్రత్యేక చొరవ తీసుకొని రూపొందించిన స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శన కార్యక్రమం ప్రజలకు ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేస్తుందని ఎంపీపీ కళ్ళం వీర భాస్కర్ రెడ్డి అన్నారు గురువారం మండల పరిధిలోని ఇరుగుపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల వారి ఆరోగ్య స్థితిగతులపై అవగాహన,పరీక్షలు, సలహాలు, ఉచిత మందులతో పరిపూర్ణమైన పర్యవేక్షణ మెరుగుపడుతుందన్నారు. క్రమంగా వ్యాధి వచ్చిన తర్వాత వైద్యం కంటే ముందుగానే వ్యాధులను అరికట్టేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఆయన వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బత్తుల నాగేశ్వరావు,, సర్పంచ దరువూరి సుజాత,,గ్రామ ప్రత్యేక అధికారి వెలుగు ఏ పి ఎం కె.బాలస్వామి, పంచాయతీ కార్యదర్శి, వెలుగు సిబ్బంది, హెల్త్ సూపర్వైజర్, హెల్త్ డిపార్టెంట్ సిబ్బంది, సభ్యులు, ఐసిడిఎస్ డిపార్టెంట్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మట్టి నమూనా సేకరణపై అవగాహన కార్యక్రమం

**తెనాలి మేజర్ న్యూస్ :** మండలంలోని హాఫ్ పేట గ్రామములో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగముగా వివిధ గ్రామాల నుంచి 606 రైతుల, నమోదు కార్యక్రమం, మట్టినమూనాల సేకరణ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు పద్మావతి, డీపీఎం రాజ కుమారి, మండల వ్యవసాయ అధికారి సుధీర్ బాబు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మట్టి నమూనాల సేకరణ తీయు విధానం గురించి అదే విధముగా అవ్‌లో నమోదు విధానముపై ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కి అవగాహన కల్పించారు. మట్టి నమూనా సేకరణలో పాల్గొన్న సిబ్బంది కి పద్ధతులపై, సాయిల్ హెల్త్ కార్డు యాప్ గురించి తీయు విధానము పై వివరించారు. కార్యక్రమంలో ఏ ఈ ఓ మురళి, వి ఏ ఏ శ్రీనివాస్ శుభోదయ రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మరియు రైతుల పాల్గొన్నారు.

# ప్రభుత్వ లే-అవుట్లలో ఇళ్లకు కల్పించే మౌలిక సదుపాయాల్లో రాజీ వద్దు




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ లే అవుట్లలో ఇళ్ల నిర్మాణం పూర్తైన ప్రాంతాల్లో ప్రజలు నివాసానికి ఇబ్బంది లేకుండా మౌలిక వసతుల కల్పనకు జీఎంసి అధికారులు ప్రతి పాదనలు సిద్దం చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. గురువారం లే అవుట్లలో ఇళ్ల నిర్మాణం, వసతుల కల్పనపై జీఎంసి, హౌసింగ్ అధికారులతో సంయుక్త సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ లే అవుట్లలో అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా జరిగేలా జీఎంసి నోడల్ అధికారులు, హౌసింగ్ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం లే అవుట్ల వారీగా నిర్మాణం అయిన ఇళ్లు, నివాసం ఉంటున్న ఇళ్ల తదితర అంశాలతో సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. అలాగే ప్రజలు నివాసం ఉండే ప్రాంతాల్లో అప్రోచ్ రోడ్లు, త్రాగునీరు, జంగిల్ క్లియర్ చేయడానికి అంచనాలు సిద్దం చేయాలన్నారు. లబ్దిదారులకు పిఎంఎవై నిధులు అందేలా ఇంటి నిర్మాణ స్థాయిలో ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పిడి ప్రసాద్, జీఎంసి ఎస్ఈ వెంకటేశ్వరరావు, నోడల్, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## దుర్గి మండలం ఆత్మకూరు దళిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వ భరోసా



**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన దళిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం కీలక ఆర్థిక భరోసా అందించింది. గతంలో వైసీపీ పాలనలో జరిగిన దాడుల కారణంగా ఆర్థికంగా నష్టపోయిన దళితులను ఆదుకుంటామని అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఈ సహాయం అందించారు. గురువారం జరిగిన ప్రజా దర్బార్ లో వెల్దుర్తి క్యాంపు కార్యాలయం వద్ద 115 మంది దళిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.1 లక్ష చొప్పున మొత్తం రూ.1 కోటి 15 లక్షల విలువైన నగదు చెక్కులను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ, దళితులపై జరిగిన అన్యాయాలను కూటమి ప్రభుత్వం ఎప్పటికీ విస్మరించదని, బాధితులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే కూటమి ప్రభుత్వ విధానమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, దళిత కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయంతో తమ కుటుంబాలకు భరోసా లభించిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రతి సమస్యకు పరిష్కార వేదిక ప్రజాదర్బార్..!

**- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** ప్రతి సమస్యకు పరిష్కార వేదిక ప్రజా దర్బార్ అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి అధ్యక్షతన నిర్వహించిన ప్రజాదర్బార్ లో నియోజకవర్గ ప్రజలు నుంచి వేర్వేరు సమస్యలపై అర్జీలను సమర్పించారు. వివిధ మండలాల నుంచి 33 మంది అర్జీలు సమర్పించగా.., అందులో వైసీపీ హయంలో కబ్జాకు గురైన భూములు, పలు రెవిన్యూ సమస్యలు, సివిల్ కేసులు పరిష్కారించాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోసం కేసులో నిందితురాలు అరెస్ట్

**తెనాలి మేజర్ న్యూస్ :** గుంటూరుకు చెందిన వాసిరెడ్డి ప్రసన్న రాధిక తెనాలి సుల్తానాబాద్‌కు చెందిన కనుమూరి కష్ణవేణితో సాన్నిహిత్యం పెంచుకుంది. కుటుంబ అవసరాలు, విదేశీ ప్రయాణ ఖర్చులు, పిల్లల చదువు, భూమి డెవలప్‌మెంట్ వంటి కారణాలతో కష్ణవేణి నుండి 400 గ్రాముల బంగారం, నాలుగు కిలోల వెండి వస్తువులు, రూ. 23 లక్షల నగదు రాధిక తీసుకుంది. ఎన్ని సార్లు అడిగినా తిరిగి ఇవ్వకపోవడంతో కష్ణవేణి పోలీసులను ఆశ్రయించగా త్రీ టౌన్ పోలీసులు నిందితురాలను గురువారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు.

## వృద్ధురాలు అదృశ్యంపై కేసు నమోదు



**తెనాలి మేజర్ న్యూస్ :** తెనాలి మండలంలోని నందివెలుగు గ్రామానికి చెందిన 70 ఏళ్ల ముంగర మాణిక్యం ఈ నెల 3వ తేదీన తెనాలికి వచ్చింది. రాత్రి 7.30 గంటల సమయంలో బస్టాండ్‌సమీపంలోని సాయిబాబా గుడి వద్ద నుండి కనబడకుండా పోయింది. కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించగా త్రీ టౌన్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకి గుంటూరు నగర ప్రజలు సహకరించాలి

**- కమిషనర్ మయూర్ అశోక్**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా, పారదర్శకంగా అందించేందుకే యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చేపట్టిందని, వార్డ్ సచివాలయ సిబ్బంది చేసే సర్వేకి నగర ప్రజలు నిర్దేశిత డాక్యుమెంట్స్ అందించి సహకరించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, సంక్షేమ పథకాలను అర్హులకు త్వరితగతిన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టం ని అమలు చేయనున్నదని, అందులో భాగంగా నగరంలో కూడా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చేస్తుందన్నారు. ఈ సర్వేలో సచివాలయ సిబ్బంది ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా కుటుంబ సభ్యుల వివరాలు సేకరిస్తారని, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డ్ ల జిరాక్స్ కాపీలు, విద్యార్హత పత్రాలు, కుల ధృవీకరణ పత్రం, భర్త మృతి చెంది ఉంటే డెత్ సర్టిఫికెట్ లు అందించి సహకరించాలని కోరారు.

# ఘనంగా ప్రారంభమైన విజ్ఞాన్స్ మహోత్సవ్ 2కే26

**- నేడు సందడి చేయనున్న ఇండియన్ ఫిల్మ్ డైరెక్టర్ ప్రదీప్ అద్వైతం**






ప్లేబ్యాక్ సింగర్, కంపోజర్, లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీ వ్యవస్థాపకుడు డాక్టర్ కొమండూరి రామాచారి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థిలోనూ పుట్టుకతోనే ఏదో ఒక కళా నైపుణ్యం ఉంటుందని, దానిని గుర్తించి ప్రోత్సహించాలని ప్లేబ్యాక్ సింగర్, కంపోజర్, లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీ వ్యవస్థాపకుడు డాక్టర్ కొమండూరి రామాచారి కోరారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న "విజ్ఞాన్ మహోత్సవం" గురువారం వైభవంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్లేబ్యాక్ సింగర్, కంపోజర్, లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీ వ్యవస్థాపకుడు డాక్టర్ కొమండూరి రామాచారి మాట్లాడుతూ విద్యార్థి పరిపూర్ణతకు మూడు సూత్రాలు ముఖ్యమన్నారు. సైన్స్, ఫైన్ ఆర్ట్స్ మరియు స్పోర్ట్స్... ఈ మూడింటి కలయికే ఒక వ్యక్తిని సమాజంలో తిరుగులేని నాయకుడిగా నిలబెడుతుందని పేర్కొన్నారు. 'కేవలం పుస్తక పఠనం, సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే విద్యార్థిని ఉన్నతుడిగా తీర్చిదిద్దలేవని, సైన్స్ టెక్నాలజీతో పాటు లలిత కళలు మరియు క్రీడలలో ప్రావీణ్యం ఉన్నప్పుడే ఒక విద్యార్థి పరిపూర్ణ వ్యక్తిగా ఎదుగుతాడు' అని ఉద్ఘాటించారు.

### గెలుపు ఒక వాక్యం, ఓటమి ఒక పాఠశాల

**- విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య**

క్రీడాకారులకు గెలుపు ఒక వాక్యం, ఓటమి అనేది ఒక పాఠశాల లాంటిదని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. ఆటలో గెలిచిన వారికి శుభాకాంక్షలు చెప్పడం సహజం. కానీ ఓడిన వారినీ అభినందించడం చాలా ముఖ్యమన్నారు. ఎందుకంటే వారు ధైర్యంగా బరిలో నిలబడ్డారు, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు.

### పాల్గొనడమే అసలైన విజయం

**- విజ్ఞాన్స్ వర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి**

మహోత్సవ్ లాంటి కార్యక్రమాంలో గెలుపు మాత్రమే ముఖ్యమైంది కాదు, పాల్గొనడమే అసలైన విజయమని విజ్ఞాన్స్ వర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి అన్నారు. విద్యార్థుల్లో పోటీ స్ఫూర్తి పాటు స్నేహ భావం కూడా పెంపొందాలనేది మా ఉద్దేశమని తెలిపారు. ఈ వేడుకల్లో 80 కి పైగా పోటీలు, వినోద కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

### కొత్తవి నేర్చుకోవడానికి ఆలస్యం చేయరాదు

**- విజ్ఞాన్స్ వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్స్లర్ ప్రొఫెసర కేవీ క్రిష్ణకిషోర్**

జీవితంలో ఏవైనా కొత్తవి నేర్చుకోవడానికి ఆలస్యం చేయరాదని విజ్ఞాన్స్ వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్స్లర్ ప్రొఫెసర కేవీ క్రిష్ణకిషోర్ విద్యార్థులకు సూచించారు. జీవితంలో ప్రతి విద్యార్థి కూడా ఏదో ఒకటి సాధించేలా ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్‌ను నిర్వహించారు.

### 80 ఈవెంట్ల నిర్వహణ

విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహోత్సవ్‌లో మొత్తం 80 ఈవెంట్లను నిర్వహించారు. మహోత్సవ్2కే26 సంబరాల్లో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, ఇంచార్జి వైస్ చాన్స్లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, అడ్వైజర్, మాజీ డీజీపీ మాలకొండయ్య, విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్రకుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు, మహోత్సవ్ 2కే26 కన్వీనర్లు, కో కన్వీనర్లు, కోఆర్డినేటర్లు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

**మన ఊరి బడిని కాపాడుకుందాం గోడపత్రిక ఆవిష్కరణ**



యుటిఎఫ్ (ఖుఖీ) పిడుగురాళ్ల ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో "ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం మన ఊరి బడిని కాపాడుకుందాం" అనే నినాదంతో రూపొందించిన గోడపత్రికను యు టి ఎఫ్ పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ ఖాసీం పీరా, సహాధ్యక్షులు జెవిడి నాయక్, జిల్లా కార్యదర్శులు వి నాగేశ్వర రావు, డి శ్రీనివాస రావు, షేక్ జమాల్, జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి విజయసారథి. పిడుగురాళ్ల, మాచవరం, దాచేపల్లి, కారంపూడి, రాజుపాలె మండలాల యుటిఎఫ్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ సారధి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన వసతులు, ఆధునిక సదుపాయాలతో బోధన జరుగుతోందని పేర్కొన్నారు. భారతదేశంలోని అనేక మంది మేధావులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి ఉన్నత స్థానాలకు చేరుకున్నారన్నారు. యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ కాసిం పీరా మాట్లాడుతూ మనబడిని కాపాడుకుందాం కార్యక్రమాన్ని యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయడంలో కృషి చేయాలని తెలియజేశారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచుకుని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, మన ఊరి బడిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా సహ అధ్యక్షులు జెవిడి నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ ఎన్ దాసు, కె వి ఎస్ ఎన్ ప్రసాద్, దాచేపల్లి, కారంపూడి, మాచవరం, రాజుపాలెం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# తల్లడిల్లిన దళిత హృదయాలకు చంద్రబాబు భరోసా

- ఆత్మకూరు ఎస్సీల ఆత్మగౌరవానికి ప్రభుత్వ సాయం..!
- అన్నమాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు..!
- 115 మంది వైసీపీ బాధితులకు రూ.1 కోటి 15 లక్షలు పంపిణీ..
- కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి, ఎస్సీ కమిషన్ మెంబర్ మేకల





**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** తల్లిడిల్లిపోయిన దళిత హృదయాలకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా కల్పించారని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో దుర్గి మండలం ఆత్మకూరు గ్రామ విపరీతమైన కుల వివక్షను ఎదుర్కొని, గ్రామ బహిష్కరణకు గురై.., ఐదేళ్ల పాటు నానా వెతలు పడ్డ 115 మంది దళిత బాధితులకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మొత్తం రూ. కోటి 15 లక్షలు నగదు చెక్కులను కూటమి ప్రభుత్వం ద్వారా అందించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జూలకంటి, ఎస్సీ కమిషన్ మెంబర్ మేకల భిక్షం ( దాసు ), దళిత నాయకులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. అలానే కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీఎస్ ఆంజనేయులు ఫోన్ ద్వారా బాధిత దళితులకు భరోసా కల్పించేలా తన సందేశాన్ని అందించారు. 115 మంది దళిత కుటుంబాలకు రూ. లక్ష చొప్పున రూ. కోటి 15 లక్షల నగదు చెక్కులను ఎమ్మెల్యే జూలకంటి చేతుల మీదిగా అందజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.., వైసీపీ హయంలో దళిత బిడ్డలెందరో జగన్ రెడ్డి ఊచకోతకు బలైపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం బలైన దళితులకు బాసటగా నిలుస్తోందని చెప్పారు. ఐదేళ్లపాటు వైసీపీ దౌర్జన్య పాలనలో ఆత్మకూరు దళితులు గ్రామాన్ని వదిలి ప్రత్యక్ష నరకం చవిచూశారని వివరించారు. ఆనాటి ప్రభుత్వంలో దళితులు పడ్డ ఇబ్బందులకు ప్రత్యక్షంగా చూసిన చంద్రబాబు, తాము అధికారంలోకి రాగానే నష్టపోయిన ప్రతిఒక్కరిని పార్టీలకు అతీతంగా ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని చెప్పారని.., ఇచ్చిన మాటకు కట్టుబడి ఉపాధి నిమిత్తం ఆర్థిక సాయం అందించారని వివరించారు. గత ప్రభుత్వంలో దాదాపు 3 వేల మంది దళితులు చంపబడ్డారని, 3 లక్షలకు పైగా సామాజీకంగా, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని వాపోయ్యారు. అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ను గంజాయి వనంలా మార్చి, డ్రగ్స్ కు కేరాఫ్ నిలిపేలా చేశారని విమర్శించారు. దళితులకు బలం, భరోసా కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఆత్మకూరు దళితుల ఉపాధికై సీఎం చంద్రబాబు అందించిన సాయానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

### దళితులకు అండగా ఉంటాం చీఫ్ విప్ జీవి

దళితులకు అండగా ఉంటామని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వెల్లడించారు. దళితులకు నగదు చెక్కులు అందజేసే కార్యక్రమంలో ఆయన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డికి ఫోన్ చేసి, ఫోన్ ద్వారా దళితుల ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మీ కోసం బ్రహ్మాందరెడ్డి ఎంతో పాటుపడ్డారని, కూటమి ప్రభుత్వం కూడా అనేక విధాలుగా మిమ్మల్ని ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉపాధికి ఆర్థిక సాయం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

### దళితుల హక్కులను కాపాడుతోంది ..!

దళితుల హక్కులను కూటమి ప్రభుత్వం కాపాడుతోందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ మేకల భిక్షం ( దాసు ) చెప్పారు. వివక్షలు, అణచివేతలపై కమిషన్ పూర్తి స్థాయిలో బాధితుల పక్షాన నిలుస్తోందని వివరించారు. 2019 నుంచి ఆత్మకూరు దళితులు పడ్డ వెతలను గుర్తించి, ఆర్థిక సాయం చేయడం పట్ల కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కళ్లం రామాంజిరెడ్డి, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మధు, దుర్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ లింగా బ్రహ్మయ్య, దుర్గి మండల పార్టీ అధ్యక్షులు జానికిరామయ్య, పార్టీ సీనియర్ నాయకులు మాగులూరి నారయ్య, మధార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వసూలు వేగవంతం చేయండి- ఆర్డీ హరికృష్ణ

తెనాలి, మేజర్ న్యూస్ : మున్సిపాలిటీలు ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్నపుడే ప్రజలకు సరైన సేవలు అందుతాయని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గుంటూరు రీజియన్ డైరెక్టర్ హరికృష్ణ అన్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గుంటూరు రీజియన్ డైరెక్టర్ హరికృష్ణ గురువారం తెనాలి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. అధికారులతో సమావేశం ఇంటి పన్నుల వసూళ్లపై సమీక్షించారు. గతేడాదికన్నా అధికంగా వసూలుకు చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీలకు ప్రధాన ఆర్థిక వనరు అయిన ఆస్తిపన్నును ప్రజలు సకాలంలో చెల్లించాలని సూచించారు. రాష్ట్రంలో ఏటా రావాల్సిన ఆస్తిపన్నులో 70 నుంచి 75 శాతమే వసూలవుతోందని చెప్పారు. ఆలస్యం చేసినందున రెండు రూపాయల పెనాల్టీ పడుతుందని గుర్తుచేశారు. తెనాలిలో గతేడాది రూ.18 కోట్లు వసూలైందని, ఈసారి రూ.2122 కోట్లు వసూలయే అవకాశం ఉందన్నారు. ఏప్రిల్ 1 నుండి 30వ తేదీలోగా పన్నును ముందస్తుగా చెల్లిస్తే అయిదు శాతం రాయితీ ఉంటుందని చెబుతూ ప్రజలు బకాయిల చెల్లింపుతోపాటు ఈ అవకాశాన్ని కూడా వినియోగించుకోవాలని కోరారు. మున్సిపల్ కమీషనర్ జె.రామఅప్పలనాయుడు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# ఏసీ రిఫ్రిజిరేషన్ టెక్నీషియన్లకు షాపుల నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే కు వినతి



**మాచర్ల మేజర్ న్యూస్ :** పట్టణంలో ఏసీ రిఫ్రిజిరేషన్ వృత్తి పై జీవనం సాగిస్తున్న టెక్నీషియన్లను ప్రభుత్వం గుర్తించి షాపుల నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని ఏసీ రిఫ్రిజిరేషన్ టెక్నీషియన్ల యూనియన్ ఉమ్మడి గుంటూరు జిల్లాల సలహాదారుడు దాసరి రమేష్ కోరారు. వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కరోనా నుండి కాలం కలిసి రాక ఏసీ రిప్రజరేషన్ టెక్నీషియన్ లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సొంత షాపులు లేక, వేలకు వేలు అద్దెలు కట్టలేక పూట గడవని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నా ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమన్నారు. ఉపాధి కరువై పలువురు టెక్నీషియన్ లు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు లేకపోలేదన్నారు. టెక్నీషియన్ లను ఆదుకోవాలని పలుమార్లు విన్నవించుకున్నా ఫలితం లేదన్నారు. జిల్లా వైస్ ప్రెసిడెంట్ దేరంగుల వీరాంజనేయులు మాట్లాడుతూ టెక్నీషియన్ లను కార్మికులుగా గుర్తించి ప్రభుత్వ గుర్తింపు కార్డులను మంజూరు చేయాలన్నారు. ఇంటి నిర్మాణాలకు స్థలాన్ని కేటాయించాలన్నారు. టెక్నీషియన్లను ఆర్థికంగా ఆదుకునేందుకు ముద్ర లోన్లు మంజూరు చేయాలన్నారు. వినతిపత్రంపై స్పందించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పట్టణంలో టెక్నీషియన్ లకు స్థలాన్ని కేటాయించేలా అధికారులకు ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో షేక్ బాజీ, నరసింహారావు, సైదులు, షాకీర్, మీరావలి, పండు, జాకీర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమం



**దాచేపల్లి, మేజర్ న్యూస్:** 12వ పి ఆర్ సి, పెండింగ్ బకాయిలు,ఇతర ఆర్థిక డిమాండ్లపై యూటీఎఫ్ ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమం లో భాగంగా ముఖ్యమంత్రి కి పంపించే పోస్ట్ కార్డులను పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లోని నారాయణపురం యూటీఎఫ్ కార్యాలయం లో గురువారం ఆవిష్కరించారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 20 నెలలు అవుతున్నప్పటికీ ఇంతవరకు 12వ పి ఆర్ సి, పెండింగ్ బకాయిలను ఇవ్వకపోవడంతో పోస్ట్ కార్డుల ద్వారా ముఖ్యమంత్రి కి ఎన్నికల హామీ ని గుర్తు చేసే దానిలో భాగంగా పోస్టు కార్డులను ఆవిష్కరించినట్లు యూటీఎఫ్ మండల శాఖ కార్యదర్శి తగరం ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా కార్యదర్శి వట్టెపు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారని ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు నాదెండ్ల యేషయ్య ,సీనియర్ నాయకులు గుండా శ్రీనివాస రావు , రాంబాబు,మోజెస్, కొండలు,వాసు,సాగర్, సోమశేఖర్, తిరుమలరావు,పరిశుద్ధ రావు,శ్రీనివాస రావు, మాణిక్యరావు,సతీష్, అబ్దుల్లా, మస్తాన్ వలీ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



**తెనాలి, మేజర్ న్యూస్** : పట్టణం లోని 23 వ వార్డు రావి రవీంద్రనాథ్ కాలనీ, పరిసర ప్రాంతాల్లో మున్సిపల్ కమీషనర్ అప్పలనాయుడు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగదీష్ లతో కలిసి పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రెండో లైన్లో కాలువలు శుభ్రం చేసేందుకు అడ్డుగా ఉన్న నాపరాళ్ళు ఇతర ఆక్రమణలను జెసిబి ద్వారా తొలగించారు. కాలువలు తీసేందుకు ఇబ్బంది లేకుండా చూడాలని స్థానికులకు సూచించారు. భవన నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో కాలువలో ఇసుక, మట్టితో పూడుకుపోవడాన్ని గమనించి సిబ్బంది చేత వెంటనే పూడిక తీయించారు. పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం వహించవద్దని సిబ్బందికి సూచించారు. ఇంటింటికి చెత్త సేకరణ కాలువలు శుభ్రం చేయించడం చెత్త తరలించడం వంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. కాలువల మీద వీధుల వెంబడి ఆక్రమణలు జరగకుండా చూడాలని టౌన్ ప్లానింగ్ సెక్రటరీలను, టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్ సమీపంలోఉన్న కల్వర్టు శుభ్రం చేయించారు. శానిటరీ సెక్రటరీలు, ప్లానింగ్ సెక్రటరీలు, పారిశుద్ధ్య, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు రూరల్ పరిధిలో విద్యుత్ కోత

**తెనాలి, మేజర్ న్యూస్ :**విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా రూరల్ పరిధిలోని చక్రాయిపాలెం, కాకర్లముడి గ్రామాల్లో విద్యుత్ కోత ఉంటుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బోరుగడ్డ అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ కోత ఉంటుందని చెప్పారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## కబ్జా కు గురైన భూముల సమస్యలను పరిష్కరించండి



**వెల్దుర్తి మేజర్ న్యూస్:** ప్రతి సమస్యకు పరిష్కార వేదిక ప్రజా దర్బార్ అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి అధ్యక్షతన నిర్వహించిన ప్రజాదర్బార్ లో నియోజకవర్గ ప్రజలు నుంచి వేర్వేరు సమస్యలపై అర్జీలను సమర్పించారు. వివిధ మండలాల నుంచి 33 మంది అర్జీలు సమర్పించగా,అందులో వైసీపీ హయంలో కబ్జాకు గురైన భూములు, పలు రెవిన్యూ సమస్యలు, సివిల్ కేసులు పరిష్కారించాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## యస్ యస్ సి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించుట కొరకు ముగ్గురు విద్యార్థులు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్** : పబ్లిక్ పరీక్షలలో యస్ యస్ సి 2026 లో అత్యుత్తమ ఫలితాల కొరకు గురజాల నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలలో అత్యుత్తమ మార్కుల సాధించిన తొలి ముగ్గురునీ ఎంపిక చేసి, వారందరికీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడుగురాళ్ల లో ర్యాంక్ అటాచ్మెంట్ ప్రోగ్రాం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించుట కొరకు శిక్షణ ఇప్పించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సందర్శించిన పల్నాడు డీఈఓ పి జె రామారావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కుల సాధించిన విద్యార్థులను తానే స్వయంగా ఇంటికి వచ్చి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, వారి ఉపాధ్యాయులను సత్కరిస్తారని హామీ ఇచ్చి ఉన్నారు. గత సంవత్సరం వలె ఈ సంవత్సరం మన పల్నాడు జిల్లాకు అత్యుత్తమ ర్యాంకులు రావాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో సత్తనపల్లి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి వి ఏసుబాబు, పిడుగురాళ్ల మండలం విద్యాశాఖ అధికారి ఏ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడుగురాళ్ల ప్రధాన ఉపాధ్యాయులు కె మల్లికార్జునరావు, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

## గురజాల ఇమాంసా కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన

**- జానపాడు టీడీపీ నాయకులు**



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్** : పిడుగురాళ్ల మండలం జానపాడు గ్రామం, తెలుగుదేశం పార్టీ సీనియర్ మైనారిటీ నాయకుడు తెలుగుదేశం పార్టీ మీద అభిమానం, పార్టీ అంటే ప్రాణం, ఒక నిజాయితీ గల కార్యకర్త స్థాయి నుంచి నాయకుడిగా ఎదిగిన వైనం, ఇప్పటికి తనకి 70 సంవత్సరాలు వచ్చినా పార్టీ కోసం కష్టపడుతూ అహర్నిశలు పార్టీకి తన సేవలు అందిస్తూన్న వ్యక్తి అతడే గురజాల ఇమాంసా... ప్రస్తుతం అతను కుటుంబ ఆర్థిక పరిస్థితి చాలా క్షీణించింది. అతనికి ఓపెన్ హార్ట్ సర్జరీ భార్యకు పక్షవాతంతో కుటుంబం కుదేలైంది. స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు, పార్టీ మారకుండా నిజాయితీగా పార్టీ కోసం కష్టపడిన వ్యక్తి గురజాల ఇమాంసా, పార్టీ కార్యకర్తగా ఎదిగిన మనిషికి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిసి జానపాడు గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు చింతలపూడి రామ్మూర్తి, జానపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆళ్ళ శ్రీనివాసరావు, దియ్యా వెంకటేశ్వర్లు, ముగ్గురు నాయకులు కలిసి, చిన్నప్పటి నుండి ఒకే గ్రామంలో, తమ కుటుంబ సభ్యుడిగా తమ తోటి మైనార్టీ నాయకుడి కుటుంబానికి చేయూత నందించారు. 100 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు, రూ. 10,000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు, ఈ ముగ్గురు నాయకులు తన మిత్రులు కావడంతో సమయానికి చేయూత నందించిన, ముగ్గురు మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేసిన గురజాల ఇమాంసా కుటుంబం.

## అపర్ణ పుష్పాలంకరణకు పిన్నెల్లి రమా హాజరు



**దుర్గి మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దుర్గి మండలం ముటుకూరు గ్రామానికి చెందిన మాదినేడి శ్రీనివాసరావు కుమార్తె అపర్ణ పుష్పాలంకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి పిన్నెల్లి రమా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పిన్నెల్లి రమా చిన్నారి అపర్ణకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, విద్యాబుద్ధుల్లో ఉన్నత స్థానం పొందాలని ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులతో స్నేహపూర్వకంగా మమేకమై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు. పిన్నెల్లి రమా పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## అన్నక్యాంటీన్లలో మౌలిక వసతుల్లో లోపాలు లేకుండా చూడండి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్** : అన్నక్యాంటీన్లలో మౌలిక వసతుల్లో ఎక్కడా లోపాలు ఉండకూడదని, నోడల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. గురువారం ఆర్టీఓ ఆఫీస్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్న వారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని అన్న క్యాంటీన్లలో లైట్లు, ఫ్యాన్ లు, త్రాగునీరు, పారిశుధ్యంపై నోడల్ అధికారులు ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు వచ్చే ప్రజల సంఖ్యకు అనుగుణంగా ఇండెంట్ తెచ్చుకోవాలని, ఏ ఒక్కరికీ ఆహారం అందలేదనే ఫిర్యాదు రాకుడదన్నారు. క్యాంటీన్ లో ఏమైనా సమస్యలు ఉంటే తెలియచేయడానికి ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ని అందరికీ కనిపించేలా ఉంచాలన్నారు.

## కెఎల్ యూనివర్శిటీకి గ్రీన్ ఉర్జా, ఎనర్జీ ఎఫిషియెన్సీ గోల్డ్ అవార్డు




**మంగళగిరి మేజర్ న్యూస్** : పచ్చదనం కలిగిన క్యాంపస్ నిర్మాణం, సౌర విద్యుత్ వినియోగంలో విశేష కృషి చేసినందుకు కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీకి జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గ్రీన్ ఉర్జా, ఎనర్జీ ఎఫిషియెన్సీ గోల్డ్ అవార్డు లభించినట్లు కెఎల్ యూనివర్శిటీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ కోనేరు లక్ష్మణ్ హవిష్ తెలిపారు. ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసిసి), నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ, డెలాయిట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 6వ గ్రీన్ ఉర్జా, ఎనర్జీ ఎఫిషియెన్సీ అవార్డ్స్ కార్యక్రమంలో, న్యూ ఢిల్లీలో ఈ నెల 4న జరిగిన 14వ గ్రీన్ ఎనర్జీ సమ్మిట్ డాన్ ఆఫ్ ఎ న్యూ ఎరా సందర్భంగా ఈ అవార్డును ప్రదానం చేశారు. విశ్వవిద్యాలయం తరపున రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు ఈ అవార్డును స్వీకరించారు. ఇంధన సామర్థ్యం, పునరుత్పాదక శక్తి, అనుబంధ రంగాల అభివృద్ధికి కెఎల్ యూనివర్శిటీ అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ఈ అవార్డు ప్రదానం చేయబడిందని తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ... ఈ గౌరవం విశ్వవిద్యాలయం స్థిరత్వం, స్వచ్ఛమైన ఇంధన ఉత్పత్తి, ఇంధన పొదుపు దిశగా సాగుతున్న ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. కెఎల్ యూనివర్శిటీ సంస్థాగత స్థాయిలో గ్రీన్ ఎనర్జీ విద్య, పరిశోధన, ఆవిష్కరణ, సుస్థిర క్యాంపస్ అమలుపై కట్టుబడి ఉందని తెలిపారు. విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థల ద్వారా 3.854 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుండగా, ఇది మొత్తం ఇంధన అవసరాల్లో సుమారు 48 శాతం వరకు తీర్చుతున్నదని వెల్లడించారు. ఇందుకు తోడుగా విస్తృత స్థాయిలో ఎల్ ఇడి, బిఎల్ డిసి రెట్రోఫిట్‌లు, స్మార్ట్ లైటింగ్ వ్యవస్థలు, ఇంధన సామర్థ్యంతో కూడిన హెచ్ విఎసి మౌలిక సదుపాయాలు, గ్రీన్ భవనాలు, రియల్-టైమ్ ఎనర్జీ మానిటరింగ్ వ్యవస్థలు అమలు చేయబడినట్లు తెలిపారు. ఈ చర్యల ద్వారా స్థిరమైన ఇంధన ఆదా సాధించబడుతూ, కొలవగల పర్యావరణ ప్రయోజనాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఇంధన సామర్థ్యం, పునరుత్పాదక శక్తి రంగాల్లో విశ్వవిద్యాలయం వివిధ డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్, సర్టిఫికేట్ కోర్సులను అందిస్తున్నదని తెలిపారు. గత మూడు సంవత్సరాల్లో ఈ రంగాల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పట్టాలు పొందడమే కాకుండా ప్రత్యేక ప్రోగ్రామ్‌లలో చేరారని చెప్పారు. పరిశోధన ప్రాజెక్టులు, పేటెంట్ దాఖలాలు, శాస్త్రీయ ప్రచురణలలో కూడా విశ్వవిద్యాలయం విశేష పురోగతి సాధించిందని పేర్కొన్నారు. సుస్థిరత అనేది విడివిడిగా చేపట్టే కార్యక్రమం కాకుండా, విద్య, పరిశోధన, సంస్థాగత ఆచరణలో సమగ్రంగా పొందుపరచాల్సిన సామూహిక బాధ్యత అని ఆయన తెలిపారు. ఈ గుర్తింపు గ్రీన్ ఎనర్జీ, ఇంధన సామర్థ్యం, వాతావరణ స్పృహతో కూడిన అభివృద్ధి పట్ల విశ్వవిద్యాలయం దీర్ఘకాల నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. గత మూడు సంవత్సరాల్లో విశ్వవిద్యాలయం అనేక జాతీయ, అంతర్జాతీయ గుర్తింపులు పొందింది. వాటిలో జిఆర్ఐహెచ్ఎ 5-స్టార్ గ్రీన్ బిల్డింగ్ సర్టిఫికేషన్, స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ గోల్డ్ అవార్డు, సిఐఐ ఎనర్జీ ఎఫిషియెంట్ యూనిట్ గుర్తింపు, ఆల్ ఇండియా స్మార్ట్ క్యాంపస్ అవార్డు, టెరీ వాటర్ సస్టైనబిలిటీ అవార్డు, అలాగే ఐసిసి గ్రీన్ ఉర్జా, ఎనర్జీ ఎఫిషియెన్సీ గోల్డ్ అవార్డు ఉన్నాయి. వడ్డేశ్వరం గ్రీన్‌ఫీల్డ్ క్యాంపస్‌లోని విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది సమిష్టి కృషి ఫలితంగానే ఈ గౌరవం సాధ్యమైందని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సలర్ డాక్టర్ జి. పార్థసారథి వర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, పి అండ్ డి సీనియర్ డైరెక్టర్ కమాండర్ జి. గురుమూర్తి, అసోసియేట్ డీన్లు డి. శేషిరెడ్డి, డాక్టర్ కె. జె. బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

**- ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్**



**పెదకాకాని మేజర్ న్యూస్** : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు కలిగి ఉండాలని జీవితంలో కొంత సమయాన్ని ధ్యానం కోసం ఉపయోగించాలని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు పెదకాకాని మండలం, నంబూరు గ్రామంలోని శ్రీ రాధా గోవింద మందిరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశాల భారత సాధు సంత్ సమాగమన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ సాదు సంత్ సమాగమన మహోత్సవానికి ఆధ్యాత్మిక కాంతి వచ్చిందన్నారు దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక చైతన్యం పంచుతున్న భాగవత ధర్మ సమాజ్ సంస్థాపకాచార్యులు, అనంత శ్రీ విభూషిత జగద్గురు శ్రీ కృష్ణ చైతన్య స్వామి వారు భక్తులకు దివ్య ఆశీస్సులు అందజేశారు. ఈ పుణ్య కార్యక్రమంలో నరేంద్రకుమార్ ధర్మపత్ని జ్యోతర్మయితో కలిసి మహోత్సవంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు స్వీకరించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని భక్తులతో ఆప్యాయంగా మమేకమయ్యారు. ఈ మహోత్సవంలో అనేక ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, సాధు సంతులు, ఆధ్యాత్మిక గురువులు, అలాగే పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి, శాంతి, ఆధ్యాత్మికత కలగలిసిన ఈ కార్యక్రమం నంబూరు గ్రామానికి ప్రత్యేక ఆధ్యాత్మిక వాతావరణాన్ని తీసుకువచ్చింది.